**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 01.10.2017.**

## పదవీవిరమణ పొందిన ముగ్గురు పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన ఎస్.ఐ., ఆర్.ఎస్.ఐ. మరియు ఏ.ఆర్.ఎస్.ఐ. ల వీడ్కోళ్ళ అభినందన సభ ది.01.10.2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న 4వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీ ఐ.సత్యనారాయణ, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్.ఎస్.ఐ. శ్రీ కె.ఎస్.వి.వి.సత్యనారాయణ మరియు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.ఎస్.ఐ. శ్రీ ఎస్.రామారావులను పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

కార్యక్రమంలో సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ డి.మోహన్‌రెడ్డి, శ్రీ జి.యువకుమార్, విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --